20 వరకు హజ్‌యాత్ర దరఖాస్తుల గడువు

హైదరాబాద్, డిసెంబర్6 (నమస్తే తెలంగాణ): ఈ నెల 20 వరకు హజ్ యాత్ర దరఖాస్తుల స్వీకరణ గడువు ఉన్నదని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సలీం తెలిపారు. ఈ ఏడాది హజ్ యాత్ర కోసం తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ దరఖాస్తులను స్వీకరిస్తున్నది. ఈ మేరకు నాంపల్లి హజ్‌హౌస్‌లో ఉచిత ఆన్‌లైన్ హజ్ అప్లికేషన్ ఫెసిలిటేషన్ కౌంటర్‌ను సలీం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ ఏఈవో ఇర్ఫాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వీఏవోఏటీ టీఎస్‌ఎస్పీడీసీఎల్ అధ్యక్షుడిగా వీరాస్వామి

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : విద్యుత్తు అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (వీఏవోఏటీ) టీఎస్‌ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడిగా డీ వీరాస్వామి, ప్రధాన కార్యదర్శిగా కొరడాల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. బుధవారం మింట్‌కంపౌండ్‌లో వీఏవోఏటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాపకంటి అంజయ్య సమక్షంలో ఈ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కే కొండల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బీ శ్రీనివాసులు, హరీశ్‌కుమార్, అదనపు జనరల్ సెక్రటరీగా ఏ నాగరాజులను ఎన్నుకొన్నారు.

19న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): తిరుమలలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 19వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవ నిర్వహించనున్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి 2024 జనవరి 1వ తేదీ వరకు 10 రోజులపాటు వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఈ తిరుమంజన సేవకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 19న ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం ఉంటుంది. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, శామీర్‌పేట్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫార్మర్ యార్డ్ నం.1 వద్ద కొత్త దానితో వినియోగంలోలేని VCB రిప్లేస్‌మెంట్ కొరకు టెండరు కోరబడుతోంది. వివరాలకు eprocurement.gov.in దర్శించండి.

సం/- రిజిస్ట్రార్

DIPR RO.No.8463-PP/CL/Advt/1/2023-24, Dt: 06-12-2023

తెలంగాణ ప్రభుత్వం నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన ఒక విశ్వవిద్యాలయం)

ఫోన్: 040-23489000/9244, 040-23396552, ఫ్యాక్స్: 040-23310076, పంజాగుట్ట, హైదరాబాద్-500 082, తెలంగాణ, వెబ్‌సైట్: www.nims.edu.in.

టెండరు ప్రకటన

Rc.No. Plng II/23/2023/Diamonds తేది: 01-12-2023

టిష్యూ ఫ్లోటేషన్ వర్క్ స్టేషన్ సేకరణ కొరకు విస్తృత శ్రేణి పేరు కలిగిన తయారీదారులు లేదా అధీకృత డీలర్ల నుండి బిడ్లు కోరబడుతున్నవి. ప్రీ-క్వాలిఫికేషన్ ప్రమాణాలు మరియు దాఖలు కొరకు గడువు తేదీతో సహా పూర్తి టెండరు స్పెసిఫికేషన్లు & తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్: www.nims.edu.in దర్శించవల్సిందిగా బిడ్డర్లు కోరబడుతున్నారు.

సం/- మెడికల్ సూపరింటెండెంట్

DIPR RO.No. 2193-DP/CL/ADVT/1/2023-24, Dt: 06-12-2023

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ

టెండరు ప్రకటన నం. 02/2023-24 (పత్రికా ప్రకటన)

దిగువ పనుల కొరకు అనుభవంగల కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి: 1. కీసర డివిజన్‌లో చర్లపల్లి-I SS నుండి 33KV కుషాయిగూడ ఫీడర్ (చర్లపల్లి SS-IV నుండి ప్రస్తుతమున్న సోర్స్) వరకు 33 KV లైన్ ఇంటర్ లింకింగ్ (స్పెసిఫికేషన్ నం. 02/2023-24/SC కేటగిరీ). 2. సైనిక్‌పురి డివిజన్‌లో 132/33KV ZTS మౌలాలి సబ్ స్టేషన్ నుండి 33/11KV మౌలాలి సబ్ స్టేషన్ వరకు 33KV మౌలాలి ఫీడర్ విభజన. (స్పెసిఫికేషన్ నం. 03/2023-24/జనరల్ కేటగిరి). టెండరు జారీ: 07-12-2023న ఉ. 10.30గం. నుండి. టెండరు జారీకి చివరి తేది: 15-12-2023న 17.00 గం.వరకు. టెండరు స్వీకరణకు చివరి తేది: 16-12-2023న 13.00గం.వరకు మరియు టెండరు తెరుచుట: 16-12-2023న 15.00గం. తదుపరి వివరాల కొరకు దర్శించండి: www.tssouthernpower.com

సం/- డివిజినల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, హబ్సిగూడ సర్కిల్

DIPR RO.No. 8424-PP/CL/ADVT/1/2023-24, Dt: 06-12-2023

ఉస్మానియా విశ్వవిద్యాలయం

హైదరాబాద్-500 007, ఇండియా.

No. 580/DIS/Old Vehicle/2023, టెండరు ప్రకటన తేది: 07-12-2023

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అందుబాటులోగల పాత మోటార్ వెహికిల్స్ అమ్మకం కొరకు సంక్షిప్త టెండరు ప్రకటన. పాత వాహనాలు (F.C ఫ్యాన్ మహీంద్రా, కమాండర్ మహీంద్రా జీప్ మెటాడోర్ వ్యాన్, అంబాసిడర్, ట్రాక్టర్, పవర్ ట్రిల్లర్) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ప్రాతిపదిక" పద్ధతిలో టెండరు-సహిత-వేలం ద్వారా అమ్మకం కొరకు రిజిస్ట్రార్, ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు సీల్డు టెండరు కోరుతున్నారు. సవివరమైన ప్రకటన విశ్వవిద్యాలయం వెబ్‌సైట్: www.osmania.ac.inలో లభిస్తుంది.

DIPR RO.No. 8433-PP/CL/ADVT/1/2023-24, Dt: 06-12-2023 సం/- రిజిస్ట్రార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం

తెలంగాణ ఫుడ్స్

IDA, నాచారం, హైదరాబాద్-500076, ఫోన్ నం.: 27152207, 08 & 09

టెండర్ ప్రకటన

No. TF/GG/Tenders/HDPE and HM-HDPE Bags/1371/2023-24 తేది: 06-12-2023

6 నెలల కాలావ్యవధి కొరకు బాలామృతం మరియు స్నాక్ ఫుడ్ (అవుటర్ బ్యాగ్స్) కొరకు HDPE బ్యాగ్స్ 20,00,000 నెం.లు మరియు స్నాక్ ఫుడ్ (ఇన్నర్) కొరకు HM-HDPE బ్యాగ్స్ 2,00,000 నెం.లు. సేకరణ కొరకు తెలంగాణ ఫుడ్స్ ఇ-టెండర్లు కోరుతోంది. నియమ నిబంధనలు, స్పెసిఫికేషన్లు మొదలగు వాటితో టెండరు షెడ్యూల్ కొరకు మరియు వివరాల కొరకు వెబ్‌సైట్ https://tender. eprocurement.gov.in దర్శించగలరు.

DIPR RO No.8432-PP/CL/Advt/1/2023-24, Dt: 06-12-2023 సం/- మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ హనుమాన్ దేవాలయము, సనత్‌నగర్, హైదరాబాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ

సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన సెల్: 08790722132, 9391116993

సదరు దేవస్థానమునకు ఈ క్రింది పేర్కొన్న లీజ్ మరిగిన నం. 1, 225 Sft. హక్కులు 2024-2026నకు (3 సంవత్సరాలు) కాలపరిమితి పూజా సామాగ్రి, కొబ్బరి కాయలు అమ్ముకునే హక్కు టెండరు కమ్ బహిరంగ వేలం ద్వారా పొందవచ్చును.

క్ర.సం.	టెండరు వివరములు	టెండరు కాలపరిమితి	ధరావతు సొమ్ము
1	పూజాసామాగ్రి, కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు టెండరు కమ్ బహిరంగ వేలం ద్వారా టెండరు "షెడ్యూలు ఫారమ్స్" ఇచ్చు తేది. 07-12-2023 నుండి 17-12-2023 వరకు ఇవ్వబడును. తేది. 18-12-2023 రోజున ఉదయం 11.30 గంటలకు టెండరు బాక్సు అధికారుల సమక్షంలో విప్పబడును. తదుపరి బహిరంగ వేలం వేయబడును.	3 సంవత్సరాల కాలపరిమితి	రూ. 5,000/- జాతీయ బ్యాంకు నందు తీసిన డి.డి. శ్రీ హనుమాన్ టెంపుల్ పేరు మీద జతపరచి టెండరు వేయవలయును. ధరావతు జతపరచనిదో కొటేషన్ తిరస్కరించబడును. ధరావత్ నగదు స్వీకరించబడదు.

పై హక్కులకు సంబంధించి టెండరు తేది: 18-12-2023 సోమవారం రోజున దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి సమక్షంలో బిడ్ తెరువబడును. టెండరులో పాల్గొనుటకు ఆసక్తి గలవారు తేది: 07-12-2023 నుండి 17-12-2023 తేది వరకు దేవాలయము ఆఫీసు నందు పనివేయు వేళలో 1,000/- (ఒక వెయ్యి రూపాయలు మాత్రమే) చెల్లించి కొటేషన్ ఫారము పొందవలయును. సరైన కారణములు తెలుపకనే పై టెండరును రద్దు పరుచుటకు/వాయిదా వేయుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారికి పూర్తి అధికారము కలదు. కావున పై అవకాశమును వినియోగించుకొని టెండరుదారులు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వహణాధికారి

DIPR RO.No. 8442-PP/CL/ADVT/1/2023-24, Dt: 06-12-2023 ఇ. శ్రీనివాసరాజు, 7416193919.

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ

(రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)

"వేర్ హౌసింగ్ సదన్", గాంధీ భవన్ వెనుక, నాంపల్లి-500 001, ఫోన్ నెం: 24735533/44, ఫ్యాక్స్: 040-24735570.

TSWC/E4/150/2021, ఇ-టెండరు ప్రకటన (ప్రెస్ కొరకు) తేది: 06-12-2023

షెడ్యూల్ ప్రకారం మ్యాన్ పవర్ ఏజెన్సీ ఏర్పాటు చేయుట కొరకు పేరొందిన ఏజెన్సీల నుండి రెండు బిడ్ల విధానం (టెక్నో-ఫైనాన్షియల్ బిడ్) క్రింద ఇ-టెండర్లు కోరబడుతున్నవి. 1. వివరణ: రెండు సంవత్సరాల కొరకు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వద్ద అవుట్ సోర్సింగ్ పర్సనల్ కొరకు మ్యాన్ పవర్ ఏజెన్సీ ఏర్పాటు చేయుట. సుమారు అంచనా వార్షిక కాంట్రాక్ట్ విలువ రూ.లలో: 17,16,00,000/- (సుమారు). బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ తేది: 08-12-2023. బయానా: రూ. 34,32,000/-. బిడ్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 18-12-2023. సాంకేతిక బిడ్ తెరచు తేది: 20-12-2023. గమనిక: టెండరు చెల్లుబాటు కాలవ్యవధి టెండరు ప్రచురణ తేదీ నుండి 90 రోజులు వుంటుంది మరియు తదుపరి 15 రోజుల కొరకు పొడిగించబడుతుంది. పూర్తి టెండరు డాక్యుమెంట్‌ను TSWC వెబ్‌సైట్: www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

DIPR RO.No. 8440-PP/CL/ADVT/1/2023-24, Dt: 06-12-2023 సం/- మేనేజింగ్ డైరెక్టర్

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి

O/o. చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-II, S.R. నగర్, హైదరాబాద్-500 038.

ఇ-టెండరు ప్రకటన

ఇ-టెండరు ప్రకటన నెం. మరియు తేది

971 /COM(E)/O&MC.II/D4/2023-2024, తేదీ: 06.12.2023

https://www.eprocurement.gov.in

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-II, S.R. నగర్, హైదరాబాద్.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము, యాదగిరిగుట్ట-508115, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ

ఇ-ప్రోక్యూర్‌మెంట్/సీల్డు టెండరు-కం-బహిరంగ వేలం షార్ట్ టెండరు ప్రకటన తేది: 19-12-2023న నిర్వహించు టెండర్లు

ఆర్.సి.నం. బి5/2752/2023 తేది: 04-12-2023

ఈ దేవస్థాన లీజెస్ విభాగమునకు సంబంధించిన 1) ప్రత మండపం వద్ద మొబైల్ క్యాంటీన్ నిర్వహణ లైసెన్స్. 2) సెంట్రల్ పార్కింగ్ వద్ద మొబైల్ క్యాంటీన్ నిర్వహణ లైసెన్స్. 3) పుష్కరిణి వద్ద మొబైల్ ఫోటో స్టూడియో నిర్వహణ లైసెన్స్. 4) పాతగుట్ట నందు అర్థభాగం కొబ్బరి చిప్పల సేకరణ లైసెన్స్. 5) పాతగుట్ట నందు పాదరక్షలు భద్రపరుచు లైసెన్స్. 6) పాత జడ్.పి.హెచ్.ఎస్. వెనుక పార్కింగ్ నిర్వహణ లైసెన్స్. 7) కొండపైన పాదరక్షలు భద్రపరుచు లైసెన్స్. 8) పాతగుట్ట నందు వాహన పార్కింగ్ నిర్వహణ లైసెన్స్. 9) పాతగుట్ట నందు గల అద్దా నం.1. 10) నీమ్ కార్ కాంప్లెక్స్ నందు షాపు నం. 11) యోగానంద నిలయం కాంప్లెక్స్ నందు గల షాపు నం. 1,3,5,7,12,13,14 12) పాతగుట్ట నందు గల దుకాణం నం. 5,7,8,9. 13) భువనగిరి నందు గల దుకాణం నం. 6,7,9,13,14,18 మొదలగు వాటికి తేది: 19-12-2023న దేవస్థాన కార్యాలయం నందు టెండర్లు నిర్వహించబడుచున్నవి.

తేది: 22-12-2023న నిర్వహించు టెండర్లు. 1) పుష్కరిణి వద్ద కొబ్బరి కాయలు విక్రయించు లైసెన్స్. 2) పుష్కరిణి మరియు పార్కింగ్ వద్ద బొమ్మలు దుకాణం లైసెన్స్. 3) పుష్కరిణి వద్ద మొబైల్ క్యాంటీన్ నిర్వహణ లైసెన్స్, 4) ప్రత మండపం వద్ద పూలు/పండ్లు విక్రయించు లైసెన్స్. 5) కొండ క్రింద పుష్కరిణి వద్ద పాదరక్షలు భద్రపరుచు లైసెన్స్, 6) పుష్కరిణి వద్ద టవల్స్, బనియన్స్, లుంగీలు విక్రయించు లైసెన్స్. 7) కొండపైన అర్థభాగం కొబ్బరి చిప్పల సేకరణ లైసెన్స్. 8) కెనరా బ్యాంకు వద్ద షాపు నం. 6, 7, 8, 9, 10. 9) జెడ్.పి.హెచ్.ఎస్. కాంప్లెక్స్ నందు షాపు నం. 37, 41, 43, 51, 52, 54, 55 మొదలగు వాటికి తేది: 22-12-2023న దేవస్థాన కార్యాలయం నందు టెండర్లు నిర్వహించబడుచున్నవి. ఇట్టి తేది: 19-12-2023న నిర్వహించు టెండరు నందు పాల్గొనదలచిన వారు తేది: 18-12-2023న సా. 4.00 గంటలలోపు మరియు తేది: 22-12-2023న నిర్వహించు టెండరు నందు పాల్గొనదలచిన వారు తేది: 21-12-2023 సా. 4.00 గంటలలోపు టెండరు షెడ్యూల్ ఖరీదు చేయవలెను.

గమనిక: ఇట్టి టెండరులో పాల్గొనుటకు ఆసక్తి గలవారు పూర్తి వివరములకు www.tender.telangana.gov.in endowments Marketing Department నందు సందర్శించగలరు. ఇతర వివరములకు నం. 8333994007, 8333994021, 9676828444నకు కార్యాలయ వేళలలో సంప్రదించగలరు.

DIPR RO.No. 8418-PP/CL/ADVT/1/2023-24, Dt: 05-12-2023 సం/- ఎన్.గీత, కార్యనిర్వహణాధికారి

కల్లాల్లో తడిసిన ధాన్యం

- నేలవాలిన వరి, మిర్చి, మక్కజొన్న
- మిగ్‌జాం తుఫాన్‌తో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రైతులకు తీవ్రనష్టం

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నీతంపేటలో వర్షపు నీటిలో మునిగిన వరి పంటను చూపిస్తున్న రైతు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 6: మిగ్‌జాం తుఫాన్ తెలంగాణపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన వరి, మిర్చి, మక్కజొన్న పంటలు నేలవాలాయి. పత్తి పూర్తిగా కారిపోయింది. పలుచోట్ల కలాల్లో, రోడ్ల వెంట ఆరబోసిన ధాన్యం తడిసి మద్దయింది. ఖమ్మం జిల్లాలో 83,000 ఎకరాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13,608 ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయి. ములుగు జిల్లాలో గోదావరి తీర ప్రాంతాల వెంబడి ఉన్న మండలాల్లో మిర్చి పంటలు నీట మునిగాయి. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలో అత్యధికంగా 380 మి.మీ వర్షపాతం నమోదైంది. నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో ఇంటి గోడ కూలి నూకతోటి పుల్లారావు, లక్ష్మి అనే దంపతులు మృతిచెందారు. అశ్వాపురం మండలం భీమవరంలో 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ పరిధిలోని ఓసీలోకి వర్షపు నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. సుమారు రూ.2 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు.

- వాగు దాటి.. బాధ్యతను చాటి

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపల్లి మండల పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ సామల సతీశ్ బుధవారం నడుము లోతు వరకు ఉధృతంగా ప్రవహిస్తున్న జంపన్నవాగును దాటి విధులకు హాజరై బాధ్యతను చాటుకున్నారు. దీనిని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అందరూ హెడ్మాస్టర్ నిబద్ధతకు హ్యాట్సాప్ చెప్తున్నారు. -ఏటూరునాగారం

ఏటా లక్ష మంది డాక్టర్లు

- దేశవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో కలిపి 1,08,940 ఎంబీబీఎస్ సీట్లు
- పదేండ్లలో 82 శాతం మేర పెరిగిన మెడికల్ కాలేజీల సంఖ్య
- ప్రస్తుతం దేశంలో ఉన్న డాక్టర్ల సంఖ్య 18.73 లక్షల మంది
- సేవలందిస్తున్న నర్సుల సంఖ్య 36.14 లక్షల మంది

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): దేశంలో ఏటా ఎంత మంది డాక్టర్లు తయారవుతున్నారో తెలుసా.. అక్షరాలా లక్షకుపైనే. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల సంఖ్య విపరీతంగా పెరగటంతో క్రమంగా డాక్టర్ల కార్ఖానాగా తయారవుతున్నది. కేంద్ర ప్రభుత్వం తాజాగా లోక్ సభకు వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ కలిపి 706 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో 1,08,940 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2014తో పోల్చితే మెడికల్ కాలేజీల సంఖ్య 82 శాతం పెరిగింది. పదేండ్ల కింద 387 కాలేజీలు మాత్రమే ఉండేవి. 51,348 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉండగా.. ఇప్పుడు 112 శాతం పెరిగింది. పీజీ సీట్లు 31,185 నుంచి 70,674కు పెరిగాయి. 127 శాతం పెరుగుదల నమోదైంది.

- ప్రస్తుతం దేశంలోని అన్ని రాష్ట్రాల మెడికల్ కౌన్సిళ్లలో కలిపి 18.73 లక్షల మంది వైద్యులు నమోదైనట్టు కేంద్రం తెలిపింది. ఇందులో 13.08 లక్షల మంది అలోపతిక్ వైద్యులు కాగా, 5.65 లక్షల మంది ఆయుష్ వైద్యులు ఉన్నారు.
- ప్రస్తుతం దేశంలో ప్రతి 834 మంది జనాభాకు ఒక వైద్యుడు అందుబాటులో ఉన్నారు. ప్రతి వెయ్యి జనాభాకు ఒక వైద్యుడు ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్తున్నది. అంటే.. అంత కన్నా మించే డాక్టర్లు ఉన్నారన్నమాట.
- ప్రస్తుతం దేశవ్యాప్తంగా 2,268 నర్సింగ్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో 1,20,585 నర్సింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.
- ప్రస్తుతం దేశంలో 36.14 లక్షల మంది రిజిస్టర్డ్ నర్సులు సేవలు అందిస్తున్నారు. ప్రతి వెయ్యి మంది జనాభాకు ఇద్దరు నర్సులు ఉన్నారు.

అత్యుత్తమ కాలేజీల్లో ఆఫ్ క్యాంపస్‌కు చాన్స్

2024-25 ఏఐసీటీఈ అప్రూవల్ హ్యాండ్‌బుక్ విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : అత్యుత్తమ కాలేజీలు, మంచి పని తీరు కనబరుస్తున్న సంస్థలు ఆఫ్ క్యాంపస్ (ప్రస్తుతం ఉన్న క్యాంపస్‌తోపాటు మరో క్యాంపస్)లను నిర్వహించుకోవచ్చు. విద్యా సంస్థ నడుస్తున్న పట్టణం లేదా నగరంతో పాటు అనుబంధ వర్సిటీ పరిధిలో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనుమతులివ్వనున్నది. ఇక ఉద్యోగులు, వర్కింగ్ ప్రొఫెషన్స్ తమ నైపుణ్యాలు పెంచుకొనేందుకు డిప్లొమా, డిగ్రీ, పీజీ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరి.. తమ చదువులను పూర్తిచేసుకోవచ్చు. ఇందుకోసం కాలేజీలు ప్రత్యేకంగా కోర్సులను నిర్వహిస్తాయి. ఇలాంటి ప్రత్యేకతలో కూడిన అప్రూవల్ ప్రాసెస్ హ్యాండ్‌బుక్‌ను ఏఐసీటీఈ బుధవారం విడుదల చేసింది. దీనిప్రకారం 2024-27 విద్యాసంవత్సరాలకు కాలేజీలకు అనుమతి ఇచ్చింది. ఇంజినీరింగ్ కాలేజీల్లో ఐడియా డెవలప్‌మెంట్ ఎవల్యూషన్ అండ్ అప్లికేషన్ (ఐడియా) ల్యాబ్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది.

4 నుంచి డీఈఐఈడీ ఫస్టియర్ పరీక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ) 2022-24 ఫస్టియర్ వార్షిక పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 4 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఏపీ ప్రభుత్వ విప్‌నకు జగదీశ్‌రెడ్డి పరామర్శ

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతూ గచ్చిబౌలిలోని కిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి బుధవారం ఉదయం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పార్శిళ్ల బుకింగ్‌కు కొత్త టెక్నాలజీ

- టీఎస్‌ఆర్టీసీలో బార్‌కోడ్, క్యూఆర్ కోడ్ విధానం
- చిల్లర, కమీషన్ సమస్యలకు చెక్ పెట్టేందుకు చర్యలు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): పార్శిళ్ల బుకింగ్‌లో చిల్లర సమస్యతో పాటు కమీషన్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు టీఎస్‌ఆర్టీసీ ఈ నెల 1 నుంచి బార్‌కోడ్, క్యూఆర్‌కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా బుకింగ్ కేంద్రాల్లో బార్‌కోడ్, క్యూఆర్ కోడ్ యంత్రాలను ఏర్పాటు చేసినట్టు కార్గో అధికారులు వెల్లడించారు. పార్శిళ్ల బుకింగ్‌తో ప్రతి నెలా కనీసం రూ.1.50 కోట్ల చొప్పున ఆదాయం లభిస్తున్నదని, ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.18.34 కోట్ల వరకు ఆదాయాన్ని సమకూర్చుకోగామని తెలిపారు. ఈ నెలలో మరో రూ.1.70 కోట్ల వరకు ఆదాయం రావచ్చని చెప్పారు.

హైదరాబాద్‌లో మరిన్ని బుకింగ్ కేంద్రాలు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం టీఎస్ ఆర్టీసీకి దాదాపు 80 పార్శిల్ బుకింగ్ కేంద్రాలు ఉన్నాయి. వినియోగదారుల నుంచి డిమాండ్ పెరుగుతుండటంతో మరిన్ని బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంస్థ నిర్ణయించింది. దీనిలో భాగంగా రానున్న రెండు నెలల్లో మరో 15 బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. గత 11 నెలల్లో ఆర్టీసీ కార్గో ద్వారా 7,33,714 పార్శిళ్లను చేరవేసినట్టు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నుంచి మేడి పాపయ్య బహిష్కరణ

ముషీరాబాద్, డిసెంబర్ 6: ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మేడి పాపయ్య మాదిగను తమ సంఘం నుంచి బహిష్కరిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ వెల్లడించారు. విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు విలేకరులకు తెలిపారు. సంఘం పేరు చెప్పుకొని వ్యక్తిగత అవసరాలే ధ్యేయంగా పని చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ పేరు వాడుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పసలాది యాదగిరి, వరిగడ్డి చందు, జన్నారం జీవన్, ధర్మారపు శ్రీకాంత్, కానుగంటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

24 లక్షల విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు

- వచ్చే విద్యాసంవత్సరానికి రెండు జతల చొప్పున అందజేత
- టెస్కోకు ఇండెంట్ సమర్పించిన విద్యాశాఖ

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : వచ్చే విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని 24 లక్షల మంది విద్యార్థులకు రెండు జతల చొప్పున యూనిఫారాలను ఉచితంగా అందజేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. 2024-25 విద్యాసంవత్సరానికి అధికారులు ఇండెంట్‌ను రూపొందించింది.. తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ (టెస్కో)కు సమర్పించారు. యూనిఫారాల కోసం రూ. 150 కోట్ల నిధులను ఖర్చు చేయనుండగా, 1.4 కోట్ల మీటర్లకు పైగా వస్త్రాన్ని టెస్కో ద్వారా కొనుగోలు చేస్తారు. ఈ వస్త్రాన్ని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు (ఎస్ఎంసీ) అందజేసి, స్థానికంగా ఉండే దర్జీలు, టైలర్ల ద్వారా కుట్టించి అందజేస్తారు. వీటిలో కొంత భాగాన్ని మహిళా సంఘాలకు అప్పగిస్తారు. ఒక్కో యూనిఫాంకు రూ.50 కుట్టు కూలీ చెల్లిస్తారు.

ఇంటర్ వరకు ఒకే కలర్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు ఒకే కలర్ యూనిఫారాలు అందజేస్తారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు పాఠశాలలు, కేజీబీవీలు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మాడల్ స్కూళ్లు, గురుకులాలు, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు, ఎయిడెడ్ విద్యాసంస్థల్లోని విద్య